
మరో మజిలీకి ముందు
ముకుంద రామారావు

# మరో మజిలీకి ముందు

ముకుంద రామారావు

***Maro  Majiliki Mundu***

*A Collection of Poems*

*By*

*Y. Mukunda Rama Rao*

*Nishita Publications*

*7-23.1, Strret No.8, Habsiguda,*

*Hyderabad – 500 007*

*Phone: 040 -  2717 8673*

*Cover Page Designing : Sisir Sahana*

*Back Cover Photo: Sripati*

*Composing: Suprint Ad Media*

*Cover Page Printing: Pragati Art Printers*

*Inner Pages: Sri Vani Print & Pack*

*Financial Aid:  Telugu University*

*Rs 4500/-*

*For Copies*

*Vishalandhra Book House, Abids, Hyerabad and its branches in A.P.*

*Navodaya Book House. Opp. Arya Samaj, Bade Chowdi, Hyderabad*

*Price*

# కవిత్వ మజిలీ కథలు

జీవితం కాశీయాత్ర అనుకుంటే అది మజిలీ మజిలీలుగా సాగుతుందని తాత్పర్యం. ఏం జరిగినా మజిలీ లోనే; వండుకున్నా, తిన్నా, కథలు చెప్పుకున్నా, మిగతాదంతా వట్టి నడక.

ఈ మజిలీ లోని తన అనుభవాలూ, అనుభూతులూ అభివ్యక్తం చేస్తున్నాడు మన కవి ముకుంద రామారావు.

ఈ జీవితయాత్రలో తన అనుభవాని కొచ్చిన అనుపేక్షణీయమైన అస్థిత్వ పరిస్థితి ఏకాంతం.

అందుకే, మొట్టమొదటి కవిత ' అలలు ' ఇలా ప్రారంభమవుతుంది:

రెండు తీరాల మధ్య ప్రయాణం

ఏకాంతం నుండి

ఏకాంతాని కేనా?

ఒంటరిగా ఒడ్డునున్న నావని అడగాలి.

నావ మాత్రం ఏం చెబుతుంది? అది కూడా ఒంటరితనంతో బాధపడుతోంది! చివర ఇలా ముగిస్తాడు:

నదిలో వదిలేసిన రికామీ పడవలా నేను

ప్రశ్నల అలలలూగుతూ

మనిషిని బాధించే మరో అస్థిత్వపరివేదన పుంఖానుపుంఖంగా ఎదురయ్యే ప్రశ్నలు. ఒంటరితనమూ, ప్రశ్నించటమూ అన్నవి మానవ అస్థిత్వంలో దిగబడిపోయిన రెండు ముళ్లు. ' మరో మజిలీకి ముందు ' అనే కవితలో మళ్లీ అదే ప్రశ్న:

పెరిగి పోతున్న ట్రాఫిక్ రద్దీలో లా

ఆ కొస కెలా చేరాలన్నది

ఎప్పుడూ తలెత్తే ప్రశ్నే!

ఈ ప్రశ్నలకి సమాధాన మెక్కడ దొరుకుతుంది? వీటికి మూలా లెక్కడ ఉన్నాయి? తనలోనే!

నా వేర్లని తెలుసుకుందు కిప్పుడు

నన్ను నేనే తప్పుకోవాల్సొస్తోంది.

మానవ జన్మలో మనకు దాపురించే మరో సంకటమేమిటంటే, మనుష్యులు ఒకరి నొకరు అర్థంచేసు కోలేకపోవటం. యంత్రశాల అనే కవితలో ఇలా శోకిస్తాడీ కవి:

అక్కడ ఒకరి భాష

మరొకరికి అర్థంకాని సంభాషణ

. . . . . . . . . . . . . . .

ఒళ్లంతా తడిమి చూసుకుంటే

ఆత్మ అంతరాత్మల సంగతేమో తెలీదు

పోల్చుకోగలుగుతున్నది ముఖచిత్రమే.

ఈ అన్వేషణ దేనికి? తన్ను తాను తెలుసుకునేందుకు, ముందు తన్ను తాను తెలుసుకుంటేనే కాని ప్రపంచాన్ని తెలుసుకోలేడు. ' స్వయం అన్వేషణ ' లో అంటాడు:

అలల్లో

కలల్లో

అన్నింటిలో

నన్ను నేనే

వెదుక్కుంటున్న వాడిని

. . . . . . . . . . . . . . . . . .

నిరంతర

ప్రయాణంలో

అన్నివేపులా

తిరిగి తిరిగి

అందరికీ

నాకు నేనుగానే

పరిచయ మవుతాను

' గుండె గువ్వ ' అనే కవితలో ఒక విచిత్రమైన సత్యం ప్రవచించాడు:

ఏమీ తెలియనితనం నుంచి

ఏదో తెలుస్తున్నతనంలోకి

ప్రవహిస్తున్న పరిణామం

నా పద్యం లాంటి పసితనం

జ్ఞానోపార్జనకీ పసితనపు అమాయకత్వానికీ వైరుధ్యం లేదంటాడు! నిజమైన వేదాంతీ. నిజమైన కవీ మాత్రమే ఇటువంటి స్థితిని సాధించగలరు. రామకృష్ణ పరమహంస లాగా, సూఫీకవుల్లాగానూ!

మనిషి ప్రపంచంలోకి వచ్చేటప్పుడు ఒంటరిగా వచ్చినా, వెళ్లేటప్పుడూ ఒంటరిగా వెళ్లినా, మానవ సంబంధాలు లేకుండా ప్రపంచంలో బతకలేడు. ఇతరులతో సంబంధాల వల్ల ఆనందాలూ కలుగుతాయి, దిగుళ్లూ కలుగుతాయి. అటువంటి ముఖ్యమైన సంబంధం తల్లి తండ్రులతో! ' నాన్న ' ను గురించి గుండెలు పట్టే మంచి కవిత రాశాడు ముకుంద రామారావు.

' వక్రరేఖల్లో' అనే కవితలో

నా చిత్రాన్ని నేను గీసుకుంటున్నాను

అంటాడు కవి.

ఎంత

సజీవ చిత్రమైనా నేను

చూసే

వక్రరేఖల్లో వికృతంగాను

ముగించినా అసంపూర్ణంగానే!

ఔను, ఈ స్వయం చిత్రలేఖనం, ఎప్పుడూ అసంపూర్ణమే!

' సమాంతర యానం' అనే కవిత కలిసి నడుస్తున్న ముసలి దంపతుల గురించి:

ఎంత నడిచినా

ఎవరి నడక వారిదే!

కలలు కన్నీళ్లే

కలిసి పంచుకోలేదు

నడక మాత్రం ఎందుకూ?

మళ్లీ అదే ఏకాంతం ఎదురౌతుంది. జీవితకాల మంతా కలిసి జీవించినా, ఎవరి కన్నీళ్లు ఎవరి కలలూ వారివి!

| |

ముకుంద రామారావు కవితల్లో సున్నితమైన హృదయం అనుభవ ప్రకంపనలకు స్పందించే తీరు కనిపిస్తుంది. ఇక్కడ మనతో మాట్లాడేది హృదయం, హేతువు కాదు.

ఐతే, సాహిత్యరంగంలోనూ, ఇతర ఆలోచనా రంగాల్లోనూ కొంతకలం హేతువు అధికార స్థానాన్ని ఆరోహించటం చరిత్రానుశీలన చేస్తే మనకు అవగతమౌతుంది. యూరప్ లో 1 8 వ శతాబ్దంలో ప్రారంభమైన హేతురాజ్యాన్ని వికాసయుగం (Age of Enlightenment) అన్నారు. ఐతే, వెంటనే ఆ శతాబ్దం చివరనే వోల్తేర్, రూసో రచనల వల్ల హృదయం మళ్లీ ప్రాముఖ్యంలోకి వచ్చింది. దీన్ని రొమాంటిక్ పునరుజ్జీవనం (Romantic Revival) అన్నారు. ఇంద్రియ చేతన (Sensibility) అనే కొత్త విషయాన్ని కనిపెట్టారు వారు. కవిత్వానికి కావలసింది బుద్ధి నైశిత్యం కాదు, చేతనా సౌకుమార్యం అని గ్రహించారు. కవిత్వానికి అనుభూతి ప్రాతిపదిక అయింది. దీని ఫలితమే వర్డ్స్ వర్త్, షెల్లీ, కీట్స్ ల్ రొమాంటిక్ కవిత్వం.

హేతు. హృదయాల మధ్య ఈ సమరం అనాదినుంచి సాగుతూనే ఉంది. ఇటీవలే హేతువును గద్దె దించామని కొందరు మేధావులు చాటుకోగా

వింటున్నాం. హేతుయుగానికి ఆధునికత (Modernism) అని వీళ్లు పేరు పెట్టారు. కాని, ఈవర్గీకరణ చెయ్యటంలో ఏ సామాన్యీకరణనైతే (generalisations) మాకు గిట్టవని వీరు అంటున్నారో అటువంటి సామాన్యీకరణలకే పాల్పడుతున్నారు! 18, 19 శతాబ్దాలను కలిపే ఒకే ఆలోచనాధోరణీ ఏదీ మనకు కనిపించదు. ఏకైకకాలంలో విభిన్న ఆలోచనారీతులున్నట్లు అవగత మౌతుంది. సైన్సులో, సైన్సు తాహతుకు ఎగబాకే సామజిక ఆర్థిక శాస్త్రాల్లో హేతువు రాజ్యం చేస్తే, ప్రభోధాత్మకమైన కమ్యూనిష్టు రచనల్లో తప్పించి సాహిత్యరంగమంతా హృదయం పరిపాలించింది.

ఆధునిక, ఉత్తరాధునిక అనే పేర్లు పెట్టటాన్నికొస్తే, వన వైభవాన్ని, రాముని విరహాన్నీ వర్ణించిన వాల్మీకి మొట్టమొదట ఉత్తరాధునికుడు. శ్రీశ్రీ కాడు. కృష్ణశాస్త్రీ, తిలక్ ఉత్తరాధునికులు, విశ్వనాధ కాడు.

I I I

' కవిత్వ మంటే నామ్నీకరణం' అన్నాడు జార్జ్ బార్కర్ (George Barker) అనే ఇంగ్లీస్ కవి. ముకుంద రామరావు కవిత్వంలో నామవాచకా లెక్కువ. విశేషణాలు, క్రియలూ తక్కువ. నామవాచకం పదచిత్రాన్ని చిత్రిస్తుంది. కనుక, కవిత్వానికి నామవాచకలు ప్రాణం. అందువల్లనే, హైకూని నామవాచకాల కవిత్వమన్నారు.

ముకుంద రామరావుకు పదాల విలువ తెలుసు. ఒక పదం సరిపోయే చోట పది పదాల్ని ఖర్చు పెట్టేసుకోడు. చాలా జాగ్రత్తగా వాడుకుంటాడు. కవులకి ఇది పనికొచ్చే లక్షణం.

*' మరో మజిలీకి ముందు '  అని ఈ పుస్తకానికి పేరు పెట్టాడు కనుక,  ఇతని కవిత్వ యాత్రకి మరో మజిలీ,  అంతటితో ఆగక ఇంకా ఇంకా మజిలీలు ఉంటాయని ఆశిద్దాం.*

ఇస్మాయిల్

# ఈ మజిలీలో ఇందరి ఆదరానికి...

- నా ఒత్తిళ్లని భరించి నా కవితల్లోని కవితాంశని ఆవిష్కరించిన నా కత్యంత ఇష్టులు శ్రీ ఇస్మాయిల్ గారికి, అడిగిన వెంటనే అమెరికా వెళ్తున్న తొందరలో కూడా భావస్ఫోరకంగా ముఖచిత్రాన్ని అందించిన ప్రముఖ చిత్రకారుడు శ్రీ శిశిర్ సహనా గారికి అనేకానేక కృతజ్ఞతలు.
- ఈ సంకలనంలోని కవితల్ని ఏర్చి కూర్చడంలో సహకరించిన కవిమిత్రులు ఇంద్రప్రసాద్ కు, పసునూరి శ్రీధరబాబుకు అనేక ధన్యవాదాలు.
- ఆదివారం వార్త సంపాదకీయంలో వలసపోయిన మందహాసాన్ని సరికొత్త కోణంలో చూపిన మాన్యులు శ్రీ ఏ బి కె గారికి నమస్సులు.
- నా మొదటి కవితాసంకలనం వలసపోయిన మందహాసాన్ని సాదరంగా ఆహ్వానించిన కవిత్వాభిమానులందరికీ అభివాదాలు.
- రమణాసుమనశ్రీ అవార్డుతో సత్కరించి ప్రోత్సహించిన సుమనశ్రీ దంపతులకు వందనాలు.
- కోరకుండానే నా కవితల్ని హిందీలోకి అనువదించిన విజయరాఘవ రెడ్డీ, శాంతసుందరి గారికి, ఆప్యాయతతో ఇంగ్లీషులోకి అనువాదం చేసిన కీ.శే.లు రాయప్రోలు శ్రీనివాస్ గారికి మనఃపూర్వక ధన్యవాదాలు.

- *ఈ సంపుటిలో కవితలన్నింటినీ తమ తమ పత్రికలలో ప్రచురించి ప్రోత్సహించిన పత్రికలవారందరికి కృతజ్ఞతాభివందనాలు.*
- *కవిత్వం కోసమే బెంగాలునుండి ఆంధ్రప్రదేశ్ కొచ్చానేమో! కవిత్వపరంగా ఈ ఆరేళ్ళలో ఎందరో గురుతుల్యులు ఇంకెందరో హితులు సన్నిహితులు. అందర్నీ మనఃపూర్వకంగా స్మరించుకుంటున్నాను.*
- *నా అభివృద్ధిని ఆనందాన్ని అన్నివేళలా ఆకాంక్షించే మా అమ్మా నాన్న ఎరుకులమ్మ, యల్లయ్య నాయుడులకు పాదాభివందనాలు. నా సాహిత్యవ్యాసంగం గూర్చి ఆరాతీసి ఆనందించే సోదరి సోదరులు, బాబాయి, అత్తా మామల్నీ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటున్నాను.*
- *అడుగడుగునా అదృశ్యశక్తిని ప్రసాదిస్తున్న శ్రీ శ్రీరాం గారికి అనేకానేక ప్రణామాలు.*

ముకుంద రామారావు

*మే 2 0 0 0*

నా

శ్రీమతి సుభాషిణి

చిరంజీవులు

లావణ్య - రామునాయుడు

చైతన్య - శంకర్

కళ్యాణ చక్రవర్తి

నిషిత - నిశ్చయ్ లకు

ప్రేమతో

# మరో మజిలీకి ముందు

కవిత్వ మజిలీ కథలు......5

ఈ మజిలీలో ఇందరి ఆదరానికి… ......14

అలలు......21

వాన కిటికీ......23

గగనం గగనాకారం......25

గుండె గువ్వ ......27

సందేహం ......29

ఆటవికమే......31

సాయం సంధ్య ......33

చీకటి తర్జుమా......35

వక్రరేఖల్లో......37

అనాహతం ......39

చలద్దృశ్యాలు ......42

ఎవరి బూడిదల్ని వారే! ......44

యంత్రశాల......46

స్వయం అన్వేషణ......49

మరో మజిలీకి ముందు......51

మనం రాసుకున్న పద్యాలే! ......53

మిలీనియం పిల్లలు ......56

బ్లాక్ కాల్....58

రీప్లే....59

మూడూ మూడే....62

సమాంతర యానం....63

అదృశ్య దృశ్యం....64

అంతర్లీనమైనాక... ....66

ఏమో! ....69

ఏకాంత వేళ....71

బందీ....73

ఇవి హైకూలు కావు....75

ఎండా వానా!....78

వైపరీత్యం....80

గుర్తొస్తే....82

మరకలు....84

మోనికా! మోనికా!....86

చిన్ని - నేను....89

అన్నా హజారే!....91

వెబ్ సైట్....93

క్రీ(నీ) డ....97

Y 2 K హంగామా!....99

నాన్న....101

ఉదయించే చీకటి.....104

అవుటర్ సిగ్నల్.....107

# అలలు

రెండు తీరాల మధ్య ప్రయాణం
ఏకాంతం నుండి
ఏకాంతానికేనా?

ఒంటరిగా ఒడ్డునున్న నావని అడగాలి
* * *

ఏ రోజైనా అదే!
ఒకే చేతితో ఈత

నిగూఢంగా గమనిస్తున్న ఒంటి కన్ను
పగలొకటి రాత్రొకటి ఆకాశంలో!

ఏమి చేద్దామనో?
* * *

దూరం జరిగినట్టే జరిగి
మళ్ళీ మోహావేశంతో
పెనవేసుకుపోయే శరీరం తుఫాను

*ఆవహించాక అణిచే శక్తేది?*

* * *

*గాలి తోడైన మబ్బుల వయ్యారాలు*

*పోతూ పోతూ*

*ఊరిస్తూ బాధిస్తూ*

*అందనంత మాత్రాన ఆడుకోవటమేనా?*

* * *

*నదిలో వదిలేసిన రికామీ పడవలా నేను*

*ప్రశ్నల అలలలూగుతూ*

\- *నవంబర్, 1 9 9 8*

# వాన కిటికీ

అన్ని మేఘాల్ని మోసుకొచ్చి
అలసి పోయినట్టుంది గాలి

కన్నీరును కుక్కుకున్న కళ్లల్లా ఆకాశం

మెరుపు మెరుపుకీ
దద్ధరిల్లి పోతున్న రోదసి

పరవశంతో పరిగెడుతున్న పక్షులు
తడి తగలని నీడకోసం అన్నింటికీ రెక్కలు

రా!
కల్లాపి జల్లో
కుండపోతో
నీకోసమే నేనని
నగ్నంగా పడుకున్న నేల

లోతట్టు ప్రాంతాల
లోలోపల గుబుళ్ళు

*రైలు రాకముందు*

*నన్నొదలని చిన్నారి*

*ఇలా వచ్చేసరికలా*

*వాళ్ల అమ్మా నాన్నల్నీ అతుకుపోయినట్టు*

*నే నొక్కడ్నే*

*కిటికీని వదలక*

*జ్ఞాపకాల తుంపర్లని తుడిచేసుకుంటూ*

*బయటికి నాలోకి*

*సెప్టెంబర్ 1 9 9 6*

# గగనం గగనాకారం

సముద్రం
అద్దమూ కాదు
అర్థమూ కాదు

పైపైన
పడుతున్న నీడల్ని తుడుచుకుంటూ
చిన్ని అలలకి కూడా చిక్కుకుని
సతమతమవుతున్న
చంద్రుడు

గర్భీకరించుకున్న సంపద సరే!
కాపు కాసినంత మేరా
విసుగూ
విరామం లేని
విస్తీర్ణం

రోజూ కాయలేని వెన్నెల
భూభాగమంతా చేరని సముద్రం
ఏదో మూల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=165**